# నవ్వితే నవ్వండి!

- సేకరణ: వాసంతి మాఘుపు.

## కాట్ ఫిష్

**సురేష్:** ఎక్కడి నుండి వస్తున్నావ్?

**రోహిత్:** చెరువు నుండి. I saw a Catfish there.

**సురేష్:** ఏమిటి? పిల్లి చేపలని పట్టడమా? అది fishing rod ఎలా పట్టుకుంది?

**రోహిత్:** ☺ ☹ ☺ ☹

## ఆపరేషన్

**సాజిత్:** హలో సుజిత్! నువ్వెందుకు అలా నీరసంగా ఉన్నావ్?

**సుజిత్:** క్రితం వారం నాకు శస్త్ర చికిత్స జరిగింది. అప్పుడు డాక్టర్ నాకడుపులో స్పాంజ్ ని వదిలేసాడు.

**సాజిత్:** అయ్యో! మరి నొప్పి పుడుతోందా?

**సుజిత్:** లేదు! కానీ, విపరీతంగా దాహం వేస్తోంది.

**సాజిత్:** ☺ ☹ ☹ ☹ ☺

## చిల్లర సమస్య!

**టీచర్:** తేజస్! ఈ గణిత సమస్య సాధించడానికి సిద్ధమా?

**తేజస్:** ఎస్, టీచర్! ఏమిటి?

**టీచర్:** నేను బస్సులో ప్రయాణం చేస్తున్నాను. నేను వెళ్లవలసిన చోటికి టికెట్ రూ.1.85. నేను కండక్టర్ కి రెండు రూపాయల నోటిస్తే, నాకు ఎంత వస్తుంది?

**తేజస్:** ఏమి రాదు!

**టీచర్:** ఏమిటి?

**తేజస్:** ఔను టీచర్. కండక్టర్ చిల్లర లేదని చెబుతాడు, బస్సు దిగేటప్పుడు గుర్తు చెయ్యమంటాడు.

**టీచర్:** ☹☺☺☹☹☺☺

## అందం!

**గీత:** నిన్న నా బాయ్ ఫ్రెండ్ ని కలిసాను శశి.

**శశి:** ఏమన్నాడు?

**గీత:** నా అంత అందమైన అమ్మాయిని ఇంత వరకు తను చూడలేదన్నాడు.

**శశి:** నీవు అతనిని నమ్మావా?

**గీత:** ఔను.

**శశి:** వాడు చెప్పేవన్నీ అబద్ధాలే! జాగ్రత్త!!

**గీత:** ☺☹☺☹

## బోస్టన్ టీ పార్టీ

**టీచర్:** చింటూ, బోస్టన్ టీ పార్టీలో ఏమయిందో చెప్పగలవా?

**చింటూ:** లేదు టీచర్! నాకు ఆ పార్టీకి ఆహ్వానము రాలేదు.

**టీచర్:** ☺☹☺☹

**పిల్లలు:** ☺☹☺☹☺☹☺☹

*(ఈసారికి ఇంతే! వచ్చే సంచికలో మరికొన్ని !!)*